సాక్షి
జగిత్యాల
బుధవారం । 23 । ఏప్రిల్ । 2025

నృసింహ స్వామి ఆలయం శుభ్రం

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మినృసింహస్వామి ఆలయాన్ని మంగళవారం రాత్రి ఫైరింజన్‌తో శుభ్రం చేశారు. ఆలయం లోపలిభాగాన్ని కొన్నాళ్లుగా శుభ్రం చేయకపోవడంతో విషయాన్ని ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ దేవాదాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఫైరింజన్‌కు ఆన్‌లైన్‌లో చలానా చెల్లించి శుభ్రం చేసినట్లు తెలిపారు.



న్యూస్‌రీల్

భూభారతిలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ పునరుద్ధరణ

- అవగాహన సదస్సులో కలెక్టర్ సత్యప్రసాద్
- పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్

సారంగాపూర్: భూభారతి చట్టంలో పట్టాదారుడు నష్టపోయినప్పుడు తిరిగి అప్పీలు చేసుకోవడానికి రెండంచెల వ్యవస్థ పునరుద్ధరించనున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సారంగాపూర్ రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సాదాబైనామాలకు ధరణిలో పరిష్కారం దొరకలేదని, భూభారతిలో సంపూర్ణ పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి ఇతరుల పేరిట బదలాయింపు అయితే పట్టాదారుడు మొదటి అప్పీల్ కింద ఆర్డీవో, రెండో అప్పీల్ కింద జేసీకి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివాదాల్లో ఉన్న భూములకూ పట్టాదారుడు నష్టపోకుండా న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతు ధరణిలోని లోపాలను సవరిస్తూ భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో గంగాధర్, డెప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తేవాలి

రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తేవాలని, తప్ప, తాలు లేకుండా చూడాలని కలెక్టర్, ఎమ్మెల్యే సూచించారు. కోనాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తూకం వేయడానికి సీరియల్ నంబర్ పాటించాలని, తేమ శాతం వస్తే తూకం వేయాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్, విండో చైర్మన్లు గుర్నాథం మల్లారెడ్డి, ఏలేటి నర్సింహారెడ్డి ఉన్నారు.

బాలికలదే పైచేయి

- ఇంటర్ ఫస్టియర్‌లో 68శాతం పాసైన బాలికలు
- 39శాతంతో బాలుర ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 54.9 శాతం బాలురు..
- 78.58 శాతంతో బాలికలు అగ్రస్థానం
- జిల్లాకు ఫస్టియర్‌లో 24.. సెకండియర్‌లో 18వ స్థానం



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలికలే పైచేయి సాధించారు. సెకండియర్‌లో జిల్లా రాష్ట్రంలో 24వ స్థానంలో నిలువగా.. ఫస్టియర్ ఫలితాల్లో 18వ స్థానంలో నిలిచింది. జిల్లాలో మొత్తం 73 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 13 మోడల్ స్కూళ్లు, ఏడు కేజీబీవీ, ఐదు సోషల్ రెసిడెన్సీలు, ఐదు మైనార్టీ రెసిడెన్షియల్స్ 5, రెండు బీసీ రెసిడెన్షియల్స్, ఐదు టీఎస్‌డబ్ల్యూఆర్‌సీజేసీ, 21 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి.

ప్రథమ సంవత్సరంలో..

జిల్లాలో మొదటి సంవత్సరం 2,554 మంది బాలురు పరీక్షలు రాయగా కేవలం 996 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇది 39శాతంగా నమోదైంది. బాలికలు 3,550 పరీక్ష రాయగా.. 2,443 మంది ఉత్తీర్ణతతో 68.82 శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలను 2,233 బాలురు రాయగా.. 1226 మంది ఉత్తీర్ణతతో 54.9 శాతం సాధించారు. బాలికలు 3,137 పరీక్ష రాసి 2,465 మంది పాసై 78.58 శాతం నమోదు చేశారు. ప్రథమ సంవత్సరం ఒకేషనల్‌లో బాలురు 570 మంది రాసి 178 మంది పాసయ్యారు. 399 బాలికలు పరీక్ష రాసి 273 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్‌లో 454 బాలురు పరీక్ష రాయగా 226 మంది పాసయ్యారు. 349 బాలికలు పరీక్షరాసి 303 మంది ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ విద్య

ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ విద్య లభిస్తుందని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించడంపై వారిని అభినందించారు. పేద విద్యార్థులు ప్రైవేటు కళాశాలలతో పోటీపడుతూ అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. సీఈసీ సెకండియర్‌లో మానుపాటి వర్ష 971, గ్రీష్మ 928, ఫస్టియర్ ఎంపీసీలో సానియామీర్జా 465, బైపీసీలో నజాలియ నస్ర 430 మార్కులు సాధించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ, అధ్యాపకులు కొట్టాల తిరుపతిరెడ్డి, రాజయ్య, సునీత, శ్రీలత, శిల్ప, మాధవి పాల్గొన్నారు.

మే 22 నుంచి సప్లిమెంటరీ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా గతేడాది కంటే మెరుగైన స్థానంలో నిలిచిందని ఇంటర్ నోడల్ అధికారి నారాయణ తెలిపారు. ఫస్టియర్‌లో 4.65శాతం, సెకండియర్‌లో 4.4శాతం ఉత్తీర్ణత పెరిగిందన్నారు. ఉత్తీర్ణులు కాని విద్యార్థుల కోసం మే 22నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్ట్‌లో తక్కువ మార్కులు వచ్చినా.. రీకౌంటింగ్.. రీ వెరిఫికేషన్ కోసం ఈనెల 30లోపు ఫీజు చెల్లించి ఫలితాలు తెలుసుకోవచ్చన్నారు. జవాబు ప్రతిని కూడా పొందవచ్చని సూచించారు.

నేనూ వస్త బిడ్డా కేసీఆర్ సభకు..



జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతతో మాట్లాడుతున్న వృద్ధుడు చిన్నమల్లయ్య

జగిత్యాలరూరల్: 'కేసీఆర్‌ను చూడాలవ్వ.. నేనూ వస్తా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు.. నన్ను ఎలాగైనా తీసుకెళ్లండి..' అంటూ జగిత్యాల రూరల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు చిన్నమల్లయ్య జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతను కోరారు. తాను కేసీఆర్‌ను చూస్తానని, తనను సభకు తీసుకెళ్లండని బతిమిలాడారు. దీనికి వసంత మాట్లాడుతూ.. కేసీఆర్ సభకు తప్పకుండా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

గ్రామగ్రామాన బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈనెల 27న గ్రామగ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించాలని వసంత సూచించారు. జగిత్యాలరూరల్ మండలం లక్ష్మీపూర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామ రక్ష అన్నారు. సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఆనందరావు, తుమ్మ గంగాధర్, మాజీ జెడ్పీటీసీ మహేశ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సునీత, స్వప్న పాల్గొన్నారు.

ఆంధ్రులు తెలంగాణకు వ్యవసాయం నేర్పారా..?

తెలంగాణ రైతులకు ఆంధ్రప్రాంతం వారు వ్యవసాయం నేర్పించారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడటం యావత్ తెలంగాణ సమాజాన్ని అవమానపర్చినట్టేనని వసంత అన్నారు. తెలంగాణ రైతులకు వెయ్యేళ్ల క్రితమే దక్కన్ ప్రాంతంలో వరి పండించిన చరిత్ర ఉందన్నారు.

పసుపు క్వింటాల్‌కు రూ.16 వేలు

మెట్‌పల్లి: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం పసుపు పంటకు రికార్డు ధర దక్కింది. ఇబ్రహీంపట్నంకు చెందిన రైతు గడ్డం చిన్నయ్య రెండు బ్యాగుల పసుపు తీసుకురాగా.. ఓ వ్యాపారి క్వింటాల్‌కు రూ.16,001 చెల్లించి కొనుగోలు చేశాడు. ఆడపదడపా ఒకటి, రెండు బ్యాగుల చొప్పున ఉన్న పసుపునకు మాత్రమే అధిక ధరలు చెల్లిస్తున్న వ్యాపారులు.. పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే పంటకు రూ.14వేల లోపు మాత్రమే చెల్లిస్తుండడం గమనార్హం.

క్లుప్తంగా

ఇంటర్‌లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో ఆత్మహత్య


శశిరేఖ(ఫైల్)

పాలకుర్తి(రామగుండం): ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన శ్యాందాస్‌నగర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం .. సావల్ల ఎల్లయ్య– గంగమ్మ దంపతుల కూతురు శశిరేఖ(17) సిరిసిల్లలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివింది. ఇటీవల పరీక్షలు రాసింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో కామర్స్ సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయ్యింది. శశిరేఖ తల్లి గంగమ్మ ఉదయమే పనికోసం పెద్దపల్లికి, తండ్రి ఎల్లయ్య క్వారీ పనికి వెళ్లాడు. శశిరేఖ ఒంటరిగా ఉన్నది. మనస్తాపంతో ఇంట్లో ఉరేసుకుంది. తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి వచ్చిచూసేసరికి విగతజీవిగా కనిపించడంతో బోరున విలపించారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె. ఇద్దరు కుమారులలో ఒకరు బాసర ట్రిపుల్ ఐటీలో చదువుతున్నాడు. మరో కుమారుడికి ఇటీవలే నేవీలో ఉద్యోగం రాగా శిక్షణ నిమిత్తం కేరళలో ఉంటున్నాడు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై స్వామి తెలిపారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య


గంగమ్మ (ఫైల్)

బుగ్గారం: జీవితంపై విరక్తితో వ్యవసాయ బావిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుగ్గారం మండలం గంగాపూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల, పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కట్ట గంగమ్మ (61) కొంతకాలంగా క్షయ వ్యాధితో బాధపడుతోంది. జీవితంపై విరక్తి చెంది ఇంటికి సమీపంలోని ఓ వ్యవసాయబావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కుమారుడు కట్ట తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. గంగమ్మకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

అత్యాచారయత్నం కేసులో రెండేళ్ల జైలు

జగిత్యాలజోన్: మహిళపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు జిల్లా జడ్జి సుగళి నారాయణ మంగళవారం తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాసారపు మల్లేశం కథనం ప్రకారం.. జగిత్యాల రూరల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళను భర్త వదిలివెళ్లిపోవడంతో పిల్లలతో కలిసి కిరాణం షాపు పెట్టుకుని జీవిస్తోంది. 2019 మే9న రాత్రి భోజనం చేసి తన పిల్లలతో కలిసి నిద్రిస్తున్న సమయంలో సొంత చిన్న మామ అయిన బోద్దుల రాజేందర్ కిటికికి ఉన్న దోమ తెరను కత్తిరించుకుని అక్రమంగా మహిళ ఇంట్లోకి చొరబడి అత్యాచార యత్నానికి ప్రయత్నించాడు. సదరు మహిళ అరవడంతో పక్కింటి వారు వచ్చేసరికి రాజేందర్ అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సతీష్ కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. కోర్టు మానిటరింగ్ అధికారులు కె.నరేష్, బి.రాజునాయక్ సాక్ష్యాలను కోర్టులో ప్రవేశపెట్టారు. పరిశీలించిన జడ్జి బొద్దుల రాజేందర్‌కు రెండేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

మెట్‌పల్లిరూరల్: ఇంటర్ ఫలితాల్లో మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకులం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సంబు రాజేందర్ 467, కోడూరి విష్ణువర్ధన్ 466, బైపీసీలో జె.సహజ్ 419, కె.శివకార్తీక్ 417, సెకండియర్ ఎంపీసీలో జె.అభిషేక్ 988, ఎం.మనోజ్ 983, బైపీసీలో ఇట్టం అక్షయ్‌కుమార్ 981, టి.అభిలాష్ 978 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ మాధవీలత, వైస్ ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి, సిబ్బంది తెలిపారు.

గురుకులం విద్యార్థుల హవా



రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచిన విద్యార్థులు


నక్క నందిని


ఎండి.నేహ


రోషిణి


మంగారపు శ్రీకుమార్


ఇట్టం అక్షయ్‌కుమార్


టి.అభిలాష్


ఎం.మనోజ్


జె.అభిషేక్


కె.శివకార్తీక్


కోడూరి విష్ణువర్ధన్


సంబు రాజేందర్


జె.సహజ్


మానస

మల్యాల గురుకులం విద్యార్థులు

మల్యాల: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకులం విద్యార్థులు 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో 63శాతం, సెకండియర్‌లో 87శాతం పాసయ్యారు. నూకపల్లి మోడల్ కళాశాల ఫస్టియర్, సెకండియర్‌లో 84శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు. తాటిపల్లి బాలికల గురుకులంలో తమ్మనవేని సంజన ఎంపీసీలో 994, నోముల దివ్యశ్రీ 993, కాటిపల్లి సాహిత్య 992, బైపీసీలో వొడ్నాల అక్షర 995, ఆకునూరి మీనాక్షి 995, కోల రిషిత 993, ఫస్టియర్ ఎంపీసీలో అయితం వైష్ణవి 466, కట్ట అశ్రిత 466, నల్ల నవ్యశ్రీ 466, పోతు అనుశ్రీ 466, బైపీసీలో సిరికొండ వర్షిణి 436, పాము వర్షిణి 435, గంపల రమ్య 435, భూక్యా పూజ 434 మార్కులుసాధించారు. ప్రిన్సిపాల్ మానస, అధ్యాపకులు వీరిని అభినందించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించారు.

రాయికల్ కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత

రాయికల్: రాయికల్ మండలం ఉప్పుమడుగులోని కేజీబీవీ విద్యార్థినులు సెకండియర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. విద్యార్థులను పలువురు అభినందించారు. సీఈసీలో నక్క నందిని 492 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో టాపర్‌గా నిలిచింది.

సారంగాపూర్‌లో 100 శాతం..

సారంగాపూర్: సెకండియర్ ఫలితాల్లో సారంగాపూర్ కేజీబీవీ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. లక్ష్మీదేవిపల్లికి చెందిన మానస సీఈసీలో 955 మార్కులు సాధించి విద్యాలయం టాపర్‌గా నిలిచింది. ఫస్టియర్‌లో 44 మందికి 42 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రిన్సిపాల్ ఎస్.వీణ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో సెకండియర్‌లో 96.22 శాతం ఉ త్తీర్ణత సాధించారు. పోచంపేటకు ఎండీ.నేహ బైపీసీలో 858 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. లక్ష్మీదేవిపల్లి నాయికపుగూడెంకు చెందిన మంగారపు శ్రీకుమార్ ఎంపీసీలో 806 మార్కులు సాధించాడు. బీర్‌పూర్ కళాశాలలో సెకండియర్‌లో 73 శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో బోరే రో షిని 957 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది.

మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాలరూరల్: ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌కు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బోదాసు నాగరాణి 457, పాంపల్లి శ్రీజ 456, ఇమ్మడి అశ్విని 450, ద్వితీయ సంవత్సరంలో శేర్ల అక్షయ 975, పంబాల కావ్య 973, ఒడ్నాల అరుణ్‌కుమార్ 964 మరికొంత మంది ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సరితాదేవి తెలిపారు.

పెగడపల్లి విద్యార్థులు..

పెగడపల్లి: స్థానిక ఆదర్శ మోడల్ స్కూల్ విద్యార్థులు ఫస్టియర్‌లో 72శాతం, సెకండియర్‌లో 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సెకండియర్ ఎంపీసీలో రేవతి 968, ఫస్టియర్ బైపీసీలో కె.అక్షయ 425 మార్కులు సాధించారు. కేజీబీవీ విద్యార్థినులు కూడా ప్రతిభ కనబర్చారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, మీనాక్షి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫస్టియర్‌లో రాయికల్ విద్యార్థులు

రాయికల్: రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపీసీలో రష్మిత 460, సీఈసీలో శ్రీనిధి 469, సౌమ్య బీపీసీలో 406, సెకండియర్‌లో త్రిష ఎంపీసీలో 951, రాజేశ్వరి బీపీసీలో 939, అక్షయ సీఈసీలో 949 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ సంతోష్ తెలిపారు. కేజీబీవీ విద్యార్థిని నక్క నందిని సీఈసీలో 492 సాధించినట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు.

మల్లాపూర్ విద్యార్థినులు..

మల్లాపూర్: ఎంపీసీలో మల్లాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని జీ.లక్ష్మీనర్సయ్య 966 మార్కులు సాధించాడు. మోడల్ స్కూల్‌లో ఫస్టియర్‌లో 81.25 శాతం, సెకండియర్‌లో 92.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూమేష్ తెలిపారు. బైపీసీ టాపర్‌గా భావన 901, సీఈసీ టాపర్లుగా శరణ్య 882, భావన 882 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో కీర్తన 358, బైపీసీలో చరిష్మా 308, సీఈసీలో రుచిత 361 మార్కులు సాధించారు.


రేవతి


శరణ్య


అక్షయ


నక్క నందిని


హర్షిత


భావన


అంజలి


సంజన


జీ.లక్ష్మీనర్సయ్య

మగ్గిడి మోడల్ స్కూల్ విద్యార్థులు...


నక్షత్ర


కౌశిక్

ధర్మపురి: ధర్మపురి మండలం మగ్గిడి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబ ర్చారు. ఫస్టియర్‌లో 148మందికి 120 మంది పాసయ్యారు. సెకండియర్‌లో 119 మందికి 111 మంది ఉత్తీర్ణులయ్యారు. మైనార్టీ గురుకులంలో ఫస్టియర్‌లో 53 మందికి 47, సెకండియర్‌లో 45 మందికి 45 మంది ఉత్తీర్ణులయ్యారు. మగ్గిడి సోషల్ వెల్ఫేర్ కళా శాలలో ఫస్టియర్‌లో 18 మందికి 13, సెకండియర్‌లో 13 మందికి 13 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను మగ్గిడి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ, అధ్యాపకులు అభినందించారు.

‘ఎస్ఆర్’ ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న నేదురి తిరుపతి

తిమ్మాపూర్: ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలోని ఎస్ఆర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ సెకండియర్‌లో ఎంపీసీలో 45 మంది 990 మార్కులకుపైగా సాధించారు. బైపీసీలో నలుగురు 990కి పైగా మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో 63 మంది 465 మార్కులకుపైగా సాధించారు. బైపీసీలో 435 మార్కులకుపైన సాధించి ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎంపీసీ సెకండియర్‌లో కాసర్ల భవాని, అబ్దుల్ రయాన్ 994 మార్కులు, సింధూజ 993 మార్కులు సాధించగా, 992 మార్కులు 16మంది సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి.సహస్ర 993మార్కులు, కదిరి స్ఫూర్తి, కొత్తపల్లి జాహ్నవి 992మార్కులు, నాదే పూజిత 991మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో బండి ప్రతిష్ఠ, మండలోజి వైశాలిని 468 మార్కులు, ఏడుగురు 467 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో హజామా హఫీన్ 436 మార్కులు, దాడి శివాని, కీర్తన, వాసవి 435మార్కులు సాధించారు. వీరిని జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, విద్యాసంస్థలు చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, డీజీఎం వాసుదేవరెడ్డి అభినందించారు.


కొత్తపల్లి: ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి సత్తాచాటిన విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి

కాంగ్రెస్ కార్యకర్తల కాళ్లలో కట్టె పెడుతున్నరు..


మహాత్ముడి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జీవన్‌రెడ్డి

జగిత్యాలటౌన్: దశాబ్దకాలం బీఆర్ఎస్ పాలనలో పదవులు అనుభవించి.. స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధి పేరిట కాంగ్రెస్ ముసుగులో వచ్చి అసలైన కార్యకర్తల కాళ్లలో కొందరు కట్టెపెడుతున్నారని, వారి కట్టెలకన్న తమ కాళ్లు బలంగా ఉన్నాయని, కట్టెపెట్టాలని చూస్తే వారి కట్టె విరుగుతుందిగానీ తాము భయపడేదిలేదని మాజీమంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. జైభీం, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాకేంద్రంలోని గాంధీనగర్ నుంచి మంచినీళ్ల బావి వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమం ఇన్‌చార్జి దినేష్ నాయకులు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీతి, నిజాయితీ, నైతిక విలువలకు కట్టుబడి ఉందన్నారు. దశాబ్దకాలం పాటు బీఆర్ఎస్ అరాచక పాలనను ఎదిరించి పోరాడిన పార్టీ కార్యకర్తల కష్టంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, పదేళ్లు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. అభివృద్ధి చేసేందుకు ముసుగు వేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ బలోపేతానికి పనిచేస్తానని వెల్లడించారు. పీసీసీ కార్యదర్శి బండ శంకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, గాజుల రాజేందర్, నక్క జీవన్ తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

రాయికల్: రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ లత అన్నారు. మండలంలోని అల్లీపూర్, ఉప్పుమడుగు, ఆలూరు, తాట్లవాయి, ఆల్యనాయక్‌తండా, రామాజీపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో వసతులు కల్పించాలని, గన్నీ సంచులు, లారీల కొరత లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఆమె వెంట తహసీల్దార్ ఖయ్యూం ఉన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న రెసోనెన్స్ చైర్మన్ డా.అంజిరెడ్డి

సత్తాచాటిన ‘రెసోనెన్స్’ విద్యార్థులు

కరీంనగర్/కొత్తపల్లి(కరీంనగర్): కరీంనగర్‌లోని కోట ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలోని రెసోనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల చైర్మన్ డి.అంజిరెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఎంపీసీలో టి.భావన, జి.సాయి అక్షిత్, కె.సహనశ్రీ, యూ.అహన్య, ఎస్.శ్రీఅక్షిత, పి.సంజన 467/470 మార్కులు, కె.కీర్తన, ఎం.అక్షయ, కె.అక్షయవర్ధన్, బి.సహశ్రీ, టి.విజయవర్ధన్, ఎం.నివ్యరెడ్డి, కె.సాత్విక్, సిహెచ్ హాస్యరెడ్డి 466/470 మార్కులు, ఏడుగురు 465, 10 మంది 464 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎం.శ్రీష 436, బి.సాయి త్రిపుర 435, వై.వంశిక, ఎం.సంజనా నాయక్, ఎం.తేజస్వీనిలు432 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎం.శ్రీనిత, ఎస్.శృతిలు 987/1000 మార్కులతో పాటు ఆరుగురు 980 ఆపై మార్కులు సాధించినట్లు తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎస్వీజేసీ కళాశాల యాజమాన్యం

‘ఎస్వీజేసీ’ విజయదుందుబి

కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో ఎస్వీజేసీ విద్యార్థులు విజయదుందుబి మోగించారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో సీహెచ్ రాజశేఖర్‌రెడ్డి 468, బి.వెన్నెల 466, బి.శ్రీనిత్య 466, బి.హరిణి 465, ఎస్.అరుణ్‌తేజ 464, కె.సహస్ర 463, ఎస్‌కే.తమన్నా 463, జె.సునీల్ 462, పి.సంజన 462, ఏ.హర్షవర్ధన్ 462 మార్కులు సాధించారు. బైపీసీలో పి.సహస్ర 437, డి.శివకుమార్ 437, డి.శ్రీనిధి యాదవ్ 435, ఎం.స్పందన 434, అనికేత్ మిశ్రా 434,శ్రీవల్లి 432, బి.రుచిత 431, ఎన్.నిహారిక 430 మార్కులు సాధించారు. సెకండియర్ బైపీసీలో పి.లిఖిత 992, ఎం.స్ఫూర్తి 992, ఎస్.రిషిక 991, టి.లిఖిత గౌడ్ 989, ఆర్.మేఘన 988, కె.కార్తీక్ 988, ఎస్.లావణ్య 987, ఎం.త్రిబిజ 987, ఎస్.రక్షిత 987 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్‌రెడ్డి అభినందించారు. ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.


ట్రినిటి కళాశాల టాపర్స్‌తో విద్యాసంస్థల అధినేత మనోహర్‌రెడ్డి

‘ట్రినిటి’ జయకేతనం

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్‌లోని ట్రినిటి విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఫస్టియర్ ఎంపీసీలో జి.మధురిమ 468 మార్కులు, సిరివైష్ణవ్య, ఉమాదేవి, వికాశ సాహి, శశాంక, లహరిక, అనూష, వైష్ణవి, అర్చన, వైష్ణవి, హారిక, శ్రీవర్ష, శ్రీజ, రిషిక, శరణ్య, ఫబిత ఐనాయత్, రశ్మిత, నేహ, నిఖిత 467మార్కులు సాధించారు. 48మంది 466 మార్కులు, 67 మంది 465 మార్కులు సాధించారు. బైపీసీలో పి.సహస్ర, ఎల్.హేమనందిని 438 మార్కులు, 16మంది 436 మార్కులు, 21మంది 435మార్కులు సాధించారు. సీఈసీలో వైష్ణవి 494మార్కులు, రాహుల్, దీపిక 490 మార్కులు, ఎంఈసీలో భువన విజయ్ 479, శ్రావణి 467మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో వి.రశ్మిత 995 మార్కులు, అజయ్, హితేష్, బాలాజీ, సంధ్య, ప్రణతి, సాయిసంహిత 994 మార్కులు, 13మంది 993, 21మంది 992, 27మంది 991మార్కులు సాధించారు. బైపీసీలో డి.జ్యోత్స్న 996, మహతి, పల్లవి 994మార్కులు, నలుగురు 993, ఏడుగురు 992మార్కులు, 12 మంది 991 మార్కులు సాధించారు. సీఈసీలో శృతి 981, ఎంఈసీలో రిషిక 980మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు.


శ్రీచైతన్య టాపర్స్‌తో కళాశాల కరస్పాండెంట్ రమేశ్‌రెడ్డి

‘శ్రీ చైతన్య’ విజయఢంకా

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. సెకండియర్ ఎంపీసీలో ఆర్.వైష్ణవి 993, లాస్యిక 992, జి.శ్రీనిత్య, పి.భరత్‌రెడ్డి, అకిరానందన్ 991 మార్కులు సాధించారు. బైపీసీలో అభ్యుదయ 994, ఎస్.భార్గవి 992, పి.స్ఫూర్తిశ్రీ, బి.రోహిత్ 990 మార్కులు సాధించారు. సీఈసీలో మధుమిత 961, ఎంఈసీలో ఎం.భానుప్రకాశ్ 951 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎ.లక్ష్మీహాసిని 468, జి.శ్రీహిత, పి.హాసినిరావు, ఎం.సాత్విక, జి.శ్రీనిధి, కె.మైత్రి 467 మార్కులు సాధించారు. 466పైగా మార్కులు 22మంది, 465 పైగా మార్కులు 14 మంది సాధించారు. బైపీసీలో ఇ.అఖిల, ఔష సినివాసన్ 437, ఎస్.విష్ణు, వి.లహరి, ఆర్.అక్షయశ్రీ, సీహెచ్.కార్తీక్ 436 మార్కులు, ఎంఈసీలో ఎల్.కమలేశ్ 474, సూర మనీష 470, సీఈసీలో హరిణి 492, కె.అంజలి 491 మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్ రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్ రావు, ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది తలెత్తనీయొద్దు

ధర్మపురి/బుగ్గారం: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తనీయొద్దని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని దోనూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. నాయకులు ఎస్.దినేష్, కుంట సుధాకర్ తదితరులున్నారు. బుగ్గారం మండలం వెల్గొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా చెల్లించి అన్నదాతలకు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వేముల సుభాష్, నర్సాగౌడ్, సత్యనారాయణరావు, సంతోష్‌రావు, గాదె తిరుపతి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాంలో పడి యువకుడి మృతి

వీణవంక: మండలకేంద్రానికి చెందిన దార క్రాంతిరాజ్(19) ప్రమాదవశాత్తు చెక్‌డ్యాంలో పడి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన క్రాంతిరాజ్ ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల గ్రామాలలో వెతికిన ఫలితం లేదు. మంగళవారం వీణవంకలోని చెక్‌డ్యాం పరిసరాలలో కుటుంబ సభ్యులు వెతుకుతుండగా శవమై నీటిలో తేలి ఉండటంతో తల్లి స్వప్న గుర్తించింది. ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి తల్లి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.